ప్రజాశక్తి
మంగళవారం 8 నవంబర్ 2022 — 8 పేజీలు
ఎన్‌టిఆర్ — కృష్ణా

ధాన్యం సేకరణలో బాలారిష్టాలు

- డౌన్‌లోడ్ అవ్వని ఈ క్రాప్ డేటా
- ర్యాండమైజేషన్‌ను వ్యతిరేకిస్తున్న మిల్లర్లు, దళారులు
- బ్యాంకు గ్యారెంటీ చెల్లింపులకు మీనమేషాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: మరికొద్ది రోజుల్లో ధాన్యం మార్కెట్లోకి రానుంది. 355 రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే)ల ద్వారా ధాన్యం సేకరించడానికి జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు పూర్తి చేసింది. ఈ క్రాప్ డేటా అందుబాటులోకి రాకపోవడంతో ముందుగా ప్రకటించినట్లు సోమవారం ధాన్యం సేకరణ కేంద్రాలు అందుబాటులోకి రాలేదు. ఈ క్రమంలోనే కొందరు మిల్లర్లు, దళారులు ధాన్యం సేకరణలో తమ హవా కొనసాగించుకునేందుకు చాపకింద నీరులా ముందస్తు ప్రయత్నాలు మొదలెట్టారు. పూర్వపు విధానంలో ధాన్యం సేకరణకు అవకాశం కల్పించాలని ప్రజాప్రతినిధులను కోరినట్లు తెలిసింది.

డేటా చిక్కులు

గత సీజన్‌లోనూ ఈ క్రాప్ చేయించుకున్న వేలాది మంది రైతుల వివరాలు ధాన్యం అమ్ముకునే సమయంలో యాప్‌లో కనిపించలేదు. యాప్‌లో వివరాలు లేని రైతులు తమ ధాన్యం మిల్లర్లకు అడిగినంతకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఈ ఏడాది ప్రారంభంలోనే యాప్‌లో డేటా అందుబాటులోకి రాకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.

పాత విధానంలో సేకరణకు అనుమతి కోరుతున్న మిల్లర్లు

జిల్లాలో 4.25 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగయ్యింది. 5.20 లక్షల టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా. గత మూడేళ్లుగా ధాన్యం సేకరణలో రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకె) ప్రేక్షకపాత్ర పోషించాయి. మిల్లర్లు ఆడింది ఆట పాడిందిపాటగా సాగింది. తేమశాతం, ఇతర నాణ్యతా ప్రమాణాలను సాకుగా చూపి కొందరు మిల్లర్లు రైతులను నిలువుదోపిడి చేశారు. 75 కిలోల బస్తాపైన మద్దతు ధరకన్నా రూ.300 నుంచి రూ.400 వరకు తగ్గించి రైతుల కొనుగోలు చేశారు. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇది ప్రభుత్వం ప్రతిష్టకు మచ్చగా మారింది. మరో ఏడాదిన్నరలో సార్వత్రిక ఎన్నికలకు సిద్ధ పడుతున్న తరుణంలో ఈ సీజన్‌లో ధాన్యం సేకరణలో దళారులు, మిల్లర్లను అదుపు చేసి రైతులకు కనీస మద్దతు ధర అందించే ప్రయత్నాలను ప్రభుత్వం మొదలెట్టింది. గత సీజన్ వరకు ముందుగా మిల్లుకు ధాన్యం తోలిన తర్వాత రైతులు ఆర్‌బికెల్లో తమ పేర్లు నమోదు చేయించుకునే వారు. ఈ ఏడాది ఆర్బీకేల ద్వారా సేకరించిన ధాన్యం ర్యాండమైజేషన్ పద్ధతిలో రైస్ మిల్లులకు పంపాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగానే జిల్లాలోని 140 రైస్‌మిల్లుల డేటాను కలెక్టు చేసి సాఫ్టవేర్‌ను రూపొందించింది. ఈ విధానంలో రైతు విక్రయించిన ధాన్యం ఏ మిల్లుకు తరలిస్తారో ముందస్తు సమాచారం ఉండదు. యాప్ బిల్లు జనరేట్ చేసిన మిల్లుకు మాత్రమే సేకరించిన ధాన్యం ఆర్బీకె ద్వారా రవాణా చేస్తారు. ఈ విధానం అమల్లోకి వస్తే ధాన్యం సేకరణలో మిల్లర్లు, దళారులు ప్రమేయం లేకుండా పోతుంది. రైతుల వద్ద (మిగతా 6లో)

బందరు పోర్టు పనులు

డిసెంబర్‌లో ప్రారంభం

- రూ.100 కోట్లతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి
- గతిశక్తి పథకంలో దివిసీమకు రైల్వే లైనుకు కృషి
- సమావేశంలో బందరు ఎంపీ బాలశౌరి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

వైసిపి ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తోందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు. సోమవారం మచిలీపట్నంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి త్వరలోనే బందరు పోర్టు నిర్మాణానికి పర్యావరణ అనుమతులు రానున్నాయని తెలిపారు. డిసెంబర్ నెలలో బందరు పోర్టు నిర్మాణ పనులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని, తర్వాత ప్రతి 15 రోజులకు నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలో పర్యాటక కేంద్రాల వృద్ధికి స్వదేశీ పథకం ద్వారా కేంద్రం నుంచి రూ. 100 కోట్లు గ్రాంటు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో మచిలీపట్నం బీచ్, కోనేరు సెంటర్, హంసలదీవి బీచ్ తదితర పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఏడాది మచిలీపట్నం మెడికల్ కాలేజీ ప్రారంభమవుతుందన్నారు. రూ. 750 కోట్ల జలజీవన్ మిషన్ నిధులతో మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో తాగునీటి పథాకాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకానికి రూ. 327 కోట్ల రూపాయలు కేంద్ర నిధుల నుండి మంజూరయ్యాయన్నారు. కేంద్ర గతిశక్తి పథకంలో చెన్నై-రేపల్లె రైల్వే మార్గం ఏర్పాటుకు కృషి జరుగుతోందన్నారు.

సిపిఎం పోరుబాట గోడపత్రిక ఆవిష్కరణ

... వార్త 4లో

నష్టపరిహారం అందేలా చర్యలు

... వార్త 5లో

వన్‌టౌన్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ వార్త 8లో

బిజెపి మతోన్మాద విధానాలపై పోరాటం

రష్యన్ విప్లవ దినోత్సవంలో సిపిఎం నేతలు

పంచాయతీ కార్మికుడిపై దాడి

గాయపడిన లవరాజు

ప్రజాశక్తి-గన్నవరం

పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుడు లవరాజు పై రాయనగర్ కు చెందిన కాట్రగడ్డ అరుణ దాడి చేసి చేతులతో కొట్టింది. నోటి కొచ్చినట్లు బూతులు తిట్టింది. ఈ సంఘటనలో లవరాజు గాయపడ్డాడు. సోమవారం జరిగిన ఈ సంఘటనపై గన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం రాయనగర్‌లో అరుణ ఇంటిముందు చెత్తను పంచాయతీ కార్మికుడు లవరాజు నిప్పంటించి దగ్ధం చేశాడు. బూడిదలు ఎత్తడానికి వెళ్లిన అతనిపై అరుణ నోరు పారేసుకుంది. అంతటితో ఆగకుండా చేయి చేసుకుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న పంచాయతీ కార్మికులు, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, కార్యదర్శి రాజేంద్ర వరప్రసాద్ వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని తెలిపారు. అందరూ కలిసి వెళ్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్మికుడుపై జరిగిన దాడిని పోలీసులు సీరియస్‌గా పరిగణించారు. ఎస్సై శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీఐటీయూ ఖండన..

పంచాయతీ కార్మికుడు లవ రాజుపై మహిళ దాడి చేయడాన్ని సిఐటియు గన్నవరం మండల కార్యదర్శి పిల్లి మహేష్ తీవ్రంగా ఖండించారు. పంచాయతీ వర్కర్ యూనియన్ మండల నాయకులు సురేష్ మండిపడ్డారు. నిందితులను శిక్షించాలని కోరారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలినాయుడు పాల్గొని సంఘటన వివరాలు తెలుసుకుని పోలీసులను కలిసి రిపోర్ట్ చేశారు. కార్మికులపై దాడులు చేసే వారిని ఉపేక్షించొద్దని కోరారు.

కార్మికులు తక్కువ... పర్యవేక్షకులు ఎక్కువ!

- విజయవాడ నగరంలో ఎక్కడి చెత్త అక్కడే
- కార్మికుల భర్తీ ప్రశ్నార్థకం

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజారోగ్య విభాగంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు తక్కువుగా... పర్యవేక్షకులు ఎక్కువుగా ఉన్నారు. దీంతో క్షేత్రస్థాయిలో పారిశుధ్య పని ముందుకు సాగక ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. పెరిగిన పని భారానికనుగుణంగా కార్మికులను భర్తీ చేయకపోగా, కౌన్సిల్ సాక్షిగా చేసిన తీర్మానం ప్రకారం కూడా కార్మికులను పనిలోకి తీసుకుంటున్న పరిస్థితి లేకుండా పోయింది. అయినా శానిటరీ సెక్రటరీలపై ఒత్తిడి పెంచి చెత్త పన్నును మాత్రం నివాసితుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ దగ్గర నుంచి వారి అనుచరులు, శానిటరీ ఇనిస్పెక్టర్, లీడ్ మేస్త్రీ, శానిటరీ సెక్రటరీ, శానిటరీ సూపర్‌వైజర్, హెల్త్ఆఫీసర్, ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి (సిఎంఒహెచ్), జోనల్ ఆఫీసర్, చివరిగా నగర కమిషనర్ ఇలా సుమారు పది మంది వరకు ఒక కార్మికుడిపై నిత్యం పర్యవేక్షణ పేరుతో పెత్తనం చేస్తూ కార్మికులపై పని ఒత్తిడి, వేధింపులకు గురి చేస్తుంటారనే విమర్శ బహిరంగ రహస్యం. పొంగిపొర్లుతున్న మ్యాన్‌హోల్స్, దెబ్బతిని పారుదల లేని డ్రైన్లు, స్వీపింగ్, క్లీనింగ్ లేని అంతర్గత రహదారులు, డ్రైన్లు, పనిచేయని మురుగునీటి శుద్ధి కేంద్రాలు, రద్దీ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనకు సరైన సదుపాయం లేకపోవడం, నగరం విస్తరణకనుగుణంగా కార్మికుల భర్తీతో పాటు సరైన పరికరాలు, నిధులు అందుబాటులో ఉండటం లేదు. ఈ కారణాల వల్ల స్వచ్ఛ సర్వేక్షణ్-22లో విఎంసి ఐదో స్థానానికి నెట్టబడిందని ప్రజారోగ్య విభాగంలోని పలువురు అధికారులతో పాటు కార్మికులు అంటున్నారు. నగరంలోని 64వ డివిజన్ల పరిధిలో 3,400 మంది డ్వాక్రా సిఎంఇవై గ్రూపు కార్మికులతో పాటు మరో ఐదు వందల మంది పర్మినెంట్ కార్మికులున్నారని సమాచారం. నగర వ్యాప్తంగా రోజువారీగా రెండు, మూడు వందల మంది కార్మికులు వివిధ కారణాల వల్ల తగ్గుతూ ఉంటుంటారు. పెరిగిన పని భారం, విస్తరణను బట్టి (మిగతా 6లో)

నందిగామ ప్రభుత్వాసుపత్రిలో డిసిహెచ్‌ఓ తనిఖీ

ప్రజాశక్తి -నందిగామ

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సమన్వయ లోపం పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లక్ష్మీకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగామ ప్రభుత్వా సుపత్రిలో వైద్య సిబ్బంది సమన్వయ బాధితరహితంగా వ్యవహరిస్తూ రోగుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్నారని పలువురు ఫిర్యాదు చేయడంతో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లక్ష్మి కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నందిగామ పట్టణానికి చెందిన వైసిపి నాయకులు మున్నా,మస్తాన్, పాములపాటి రమేష్ రోగులు కలిసి నందిగామ వైద్య ఆసుపత్రిలో నర్సులు బాధ్యత రహితంగా వ్యవహరిస్తూన్నారని, సమయపాలన పాటించటం లేదని, కనీసం గర్భిణీ స్త్రీని పట్ల కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ను కూడా 'నీవు ఎవరు అంటూ' ఎదురు తిరిగి ప్రశ్నిస్తున్నారని షాహిద నర్సుపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం వైద్యా ఆరోగ్య శాఖ అధికారి సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఆస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ పట్ల ఆ గౌరవంగా మాట్లాడిన నర్స్ పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఆస్పత్రి సూపరెన్టెంట్ సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

- వీఓఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎ. కమల

వీఓఎను పరామర్శిస్తున్న కమల

ప్రజాశక్తి-మైలవరం : వీఓఏపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వీఓఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు ఏ. కమల డిమాండ్ చేశారు. జి.కొండూరు మండలం దుగ్గిరాలపాడు గ్రామానికి చెందిన వీఓఏ ప్రమీలాపై ఆదే గ్రామానికి చెందిన సర్పంచ్ ఇటీవల దాడి చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మైలవరం మండల కార్యదర్శి సీహెచ్ సుధాకర్, యానిమేటర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాతో కలసి సోమవారం ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ గతంలో కూడా అనేక అవినీతి ఆరోపణలు ప్రమీలాపై చేశారని, ఆ ఆరోపణలు అన్ని వాస్తవాలు కాదని విచారణలో తెలిందన్నారు. అధికార పార్టీకి చెందిన సర్పంచ్ మహిళ అనే చూడకుండా దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రమీలాను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రమీలాకు మద్దతుగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేటలోని ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగబోయే నియోజకవర్గ స్థాయి జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్‌ను జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ స్థానిక ఏపీజే అబ్దుల్ కలాం ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతాయని అన్నారు. అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో జగనన్న క్రీడా సంబరాలకు 17 సంవత్సరాలు పైబడిన పురుషులు, స్త్రీలు ఎవరైనా సరే ఉత్సాహంగా ఉన్నవారు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాట్ మెంటన్ లాంటి క్రీడలకు పేర్లు నమోదు చేయించుకోవచ్చని తెలిపారు. క్రీడల్లో ఉత్సాహవంతులైన యువతీ యువకులు ఎవరైనా ఉంటే జగనన్న క్రీడా సంబరాలు మండల ఇంచార్జ్ శ్రీనివాస్ 7013419902, గంట వెంకటేశ్వర్లు 9948225132 లను సంప్రదించవచ్చునని తెలిపారు.

అన్ని తరగతుల వారికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఏ కొండూరు : అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు సోమవారం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు తెలియజేశారు. సర్పంచ్ ముచ్చు సీతయ్య, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, వైస్ ఎంపీపీ గుంటకల్ శివారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522510
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్‌ని రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్మటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి ది. 01-04-2021 వరకు రావలసిన బకాయి మొత్తము రూ. 50,86,027.90/- (అక్షరాలా యాభై లక్షల ఎనభై ఆరు వేల ఇరవై ఏడు రూపాయల తొంభై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 12-12-2022న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఋణగ్రహీత వివరములు : 1) మెస్సర్స్ రాజేశ్వరి పేపర్ ప్రొడక్ట్స్, ప్రొ॥ **శ్రీమతి కోడూరు బాలకృష్ణ**, భర్త : కోడూరు రవి, ఆర్.ఎస్.నెం. 165/4, నెక్కలం రోడ్డు, గొల్లగూడెం గ్రామం, ఆగిరిపల్లి మండలం, కృష్ణా జిల్లా, ఎపి - 521212. **2) శ్రీమతి కోడూరు బాలకృష్ణ**, భర్త : కోడూరు రవి, డి.నెం. 48-12-3, రాజేశ్వరి నిలయం, రింగ్‌రోడ్డు, కే హెూటల్ ప్రక్కన, గుణదల, విజయవాడ.

స్థిరాస్తి వివరములు

శ్రీమతి కోడూరు బాలకృష్ణ గారి పేరిట కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రార్, ఆగిరిపల్లి మండలం, నెక్కలం గొల్లగూడెం పంచాయితీ, అడవినెక్కలం గ్రామం, ఆర్.ఎస్.నెం. 165/4, కొత్త నెం. 165/4బి, అసెన్‌మెంట్ నెం. 1096 వద్ద ఎకరా 0.62 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయేతర భూమి అందలి ఫ్యాక్టరీ నిర్మాణంతో సహా. **హద్దులు : తూర్పు :** భీమవరపు వాణి గారి భూమి, **దక్షిణం :** రాజేశ్వరి హరికాన్ బ్లాక్స్‌కి విక్రయించిన భూమి, **పడమర :** డొంక, **ఉత్తరం :** నెక్కలపు వెంకాయమ్మ మరియు ఇతరులకి చెందిన భూమి.

రిజర్వుధర (రూ.) : 54,78,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 5,47,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www. unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID:arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది : 05-11-2022
ప్రదేశం : ANU క్యాంపస్, గుంటూరు

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

మేడం క్యూరీ, సివి రామన్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి పట్టణ జనవిజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాగార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మేడం క్యూరీ, సివి రామన్ జయంతి వేడుకలు నిర్వహించారు. మేడం క్యూరీ 155 వ సివి రామన్ 134వ జయంతి వేడుకల సందర్భంగా సభ నిర్వహించారు . జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్ కే సర్దార్ సాహెబ్ ఈ కార్యక్రమానికి అధ్యక్షులు వహించారు. ముందుగా క్యూరీ సివి రామన్ చిత్రపటాలకు పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మేడమ్ క్యూరీ మేడం క్యూరీ పై వేసిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి చెరుకూరి పుష్పలత మాట్లాడుతూ మేడమ్ క్యూరీ అసాధారణమైన స్ఫూర్తిదాయక మహిళా అన్నారు. మరో అతిధి డాక్టర్ మామిడి శీతారామారావు మాట్లాడుతూ సివి రామన్ 12వ తేట మెట్రిక్యులేషన్‌లో గోల్డ్ మాన్ సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

9న కీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-మైలవరం

మైలవరం నియోజకవర్గ స్థాయిలో జగనన్న క్రీడా సంబరాల ఎంపికను ఈనెల 9వ తేదీన స్థానిక లకిరెడ్డి హానిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బీఎం లక్ష్మీకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ ఆటల్లో ఎంపికలు నిర్వహి స్తామన్నారు. బాలురకు మాత్రమే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
Os .No .143/2022

Between:-
చిత్రపు నాగేశ్వరరావు ...వాది
మరియు
జయన కృష్ణ
నీలం మాలతి ...ప్రతివాదులు
To
నీలం మాలతి ,భర్త ఎస్.వి.బి.ఆర్ .ప్రసాద్, డోర్ నెం.11-62-121ఎ, వినాయకుని గుడి దగ్గర, 1వ టౌన్ , విజయవాడ, ఎన్టిఆర్ జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం ది.15-11-2022వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా తేదిన పైన తెలిపిన కోర్టు లో ఉదయం గం.10.30 ని.లకు స్వయంగా కాని,వకీలు ద్వారా గాని ,హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీ పైన పరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేది 15-11-2022

ఇట్లు
గోపు శ్రావణ్ కుమార్,
వాది తరపు న్యాయవాది,
నందిగామ -521185.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT MACHILIPATNAM
I.P. No.3/2019

Between :
Posina Naga Phanindra ... Petitioner /Debtor
And
1. Madireddy Vijay and 19 others .... Respondents / Creditors
2. Dhanikonda Chinni, S/o (Not known to pettr), Fancy Business, R/o Near Ramalayam, Narayanapuram, Machilipatnam.
11. Battina Yesu, S/o (Not known to pettr), Business, R/o Near to Water Tank, Circar thota, Machilipatnam.
12. Pamarthi Lakshmi, W/o Venkateswara Rao, Properties, R/o Near to Vyaparamma Talli Temple, Sukarlabada, Machilipatnam,

పై ఐ.పి. నెం. 3/2019 రులో పైన తెలిపిన 2,11,12 రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం ది. 21-11-2022కు వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై మీ అభ్యంతరములను స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది:21-11-2022
మచిలీపట్నం
ది.05-11-2022

P.S.V.R. Sunil Babu, M.Com, B.L.
Md. Iliyas, B.Sc., LL.B.,
Advocates,
Bhaskarapuram, Machilipatnam.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి, అవనిగడ్డ.
ఓ.ఎస్. 24/2020

బిట్వీన్ :
కోనేరు వెంకట పూర్ణిమ ...పిటీషనరు / వాది
అండ్
1) రావి వెంకట కృష్ణారావు
2) రావి శివప్రసాద్ ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

పై నెంబరు గల దావాలో 2వ ప్రతివాదికి సమన్లు నిమిత్తం ది. 30-11-2022కి వాయిదా అయివున్నది. కావున సదరు 2వ ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణలు వున్న యెడలవాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానింపబడును.
వాయిదాతేది : 30-11-2022

ఇట్లు
మత్తి వెంకటేశ్వరరావు,
అడ్వకేటు, అవనిగడ్డ.
సెల్ : 94403 68858

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.56/2017 ఇన్ ఓ.యస్.నెం.370/2014
బిట్వీన్:

కోట కృష్ణ ....డి. హెచ్. ఆర్.
అండ్
నల్లమోలు లోహిత ...జే.డి.ఆర్.

పై నెంబరు ఈ.పి.లోని ఉదహరించిన జే.డి.ఆర్. యొక్క సంపూర్ణ స్వాదీన హక్కు భుక్తములలో ఉన్న ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని ది.24-11-2022వ తేదీన ఉదయం గం10-30 ని॥లకు పైన తెలుపబడిన శ్రీ కోర్టువారి యెదుట బహిరంగ వేలము వేయబడును. కావున బహిరంగ వేలములో పాల్గొన దలచినవారు ఆ రోజున ఉదయం గం10-30ని॥లకు శ్రీ పై కోర్టువారి యెదుట హాజరు అయి బహిరంగ వేలములో పాల్గొని సదరు ఆస్తిని పాడుకొనవచ్చునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు: ఎన్.టి.ఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం ముచ్చింత్యాల గ్రామము జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రీ పరిదిలోని ఆర్.నెం.ఎస్.129/1 లో 0-69 సెంట్లు మరియు ఆర్.నెం.ఎస్.129/2 లో 1 ఎకరం-21 సెంట్లు మరియు ఆర్.నెం.ఎస్.129/3 లో 0.72 సెంట్లు మొత్తాము 2 ఎకరాల-62 సెంట్లు లోని భూమిలో ఉత్తరము వైపున ఉన్న 1ఎకరం 31 సెంట్లు (0.535 Hers) విస్తీరణం గల భూమి.
ధీనికి హద్దులు:
తూర్పు: శ్రీ పొన్నం బాపనయ్య భూమి, దక్షిణం: నల్లమోలు రాధిక భూమి, పడమర:రోడ్డు, ఉత్తరం: వాగు, పోరోంబోక్ భూమి.
డిహెచ్.ఆర్.విలువ 7,00,000-00
సబ్ రిజిస్ట్రార్ విలువ 8,51,500-00
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వేలం తేదీ:24-11-2022
తేదీ:05-11-2022,
జగ్గయ్యపేట.

గోపినాథ్ మామిడిబత్తుల
డీహెచ్.ఆర్ తరపు అడ్వకేట్
జగ్గయ్యపేట

బూదవాడ గ్రామ పంచాయితీ
టెండర్ ప్రకటన

తేది:10-02-2022

కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట మండలం, బూదవాడ గ్రామ పంచాయితీలో కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు 01-04-2022 నుండి 31-03-2023 వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ది.14-02-2022వ తేది సాయంత్రం 5-00గంటల వరకు గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించి తేది:24-02-2022న ఉదయం 11గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలోసీల్డ్ టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాల కొరకు కార్యాలయం పనిచేయు వేళల యందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వరుస.నెం	పని వివరాలు	కాలపరిమితి	కావలసిన వ్యక్తులు	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వాహణకు స్వీపర్లు	1-4-2022 నుండి 31-3-2023	17 మంది	3000/-
2.	మంచినీటి సరఫర(ఫిట్టర్)	1-4-2022 నుండి 31-3-2023	1	3000/-
3.	వీధి దీపాలు నిర్వాహణ	1-4-2022 నుండి 31-3-2023	1	3000/-

గమనిక:గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, పంచాయితీ నిధులు బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లు స్వీకరించటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి అధికారము కలదు.

గుగులోతు లక్ష్మీ బాలాజీ
సర్పంచ్,
గ్రామ పంచాయితీ బూదవాడ,
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా.

బి.శివాజి
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ బూదవాడ
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా.

AMRITA SAI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY (AUTONOMOUS)
Approved by AICTE, New Delhi
Permanently Affiliated to JNTU Kakinada, SBTET AP
Amrita Sai Nagar, Paritala, Kanchikacherla (MD), NTR (Dt.)
Web: www.amritasai.org.in; Mail: asist@amritasai.org.in
Toll Free 1800 1212 369, 9948230222, 9490797539

ECET-2022 Spot Admissions - B Tech (Lateral Entry)

There are few vacancies for Institutional Spot Admissions for the year 2022-23.

Candidates who have not taken admission so far and desirous for admission in CIVIL, EEE, MECH, ECE, CSE, CSD, CSM, CIC, CBA courses, have to attend the institutional spot admissions at 10:00 AM on 08/11/2022 i.e, Tuesday at the college premises with all the original certificates. The seats will be allotted as per the norms of the Convener A.P-ECET-2022 (Admissions). Candidates admitted under spot admission are not eligible for Tuition Fee Reimbursement.

Date: 07/11/2022

Sd/-
Secretary & Correspondent

యూత్ ఫెస్టివల్ నిర్వహణకు కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి- మచిలీపట్నంరూరల్

కృష్ణా యూనివర్సిటీలో కృష్ణ తరంగ్ పేరిట నిర్వహించే ఇంటర్ కాలేజీయేట్ యూత్ ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించిన విధి విధానాలు ఖరారుకు సంబంధించి డిసెంబర్ 19-23 మధ్య తిరుపతి లోని పద్మావతి మహిళా యూనివర్సిటీలో జరుగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్ నందు కృష్ణా యూనివర్సిటీ ప్రాతినిధ్యం వహించుటకు అనుగుణంగా డిసెంబర్ మొదటి వారంలో కష్ణ తరంగ్ పేరిట యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన చేస్తున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ కే. బి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం జరిగిన యూత్ ఫెస్టివల్ అడ్వైసరీ కమిటీ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ యూత్ ఫెస్టివల్ విజయవంతమగుటకు యూనివర్సిటీ అధ్యాపకులు యూనివర్సిటీ అనుబంధ కళాశాలల అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది తో కమిటీ ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యూత్ ఫెస్టివల్ కి చైర్మన్ గా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కే. బి. చంద్ర శేఖర్ , వైస్ చైర్మన్ గా యూనివర్సిటీ రెక్టార్ డి. సూర్య చంద్ర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి. రామిరెడ్డి, కన్వీనర్ గా డాక్టర్ ఎం. కోటేశ్వరరావు వ్యవహరిం చనున్నట్లు వైస్ ఛాన్సెలర్ కే. బి. చంద్ర శేఖర్ తెలిపారు.

విద్యార్థిని లక్ష్మి దమయంతికి అభినందన

కృష్ణా విశ్వవిద్యాలయం శాస్త్ర సాంకేతిక కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి. లక్ష్మి దమయంతి తమిళనాడులోని నీలగిరి కొండలలో నిర్వహించిన జాతీయస్థాయి పర్వతాది. రోహణ యాత్ర-2022 కు ఎంపికయ్యి సమర్ధవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన సంధర్భంగా ఉపకులపతి ఆచార్య కే.బి. చంద్రశేఖర్ అభినందించారు. ఈసందర్భంగా ప్రశంసపత్రాన్ని, బ్యాడ్జ్ ను ఆయన చేతుల మీదుగా అందించారు. రిజిస్ట్రార్ ఎం. రామిరెడ్డి, శాస్త్ర, సాంకేతిక కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.బాబురెడ్డి, విశ్వవిద్యాలయ ఎన్ .సి.సి అధికారి డా. డి. రామశేఖరరెడ్డిలు అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి చంద్రశేఖర్

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వంశీ

తేలప్రోలులో 'గడపగడపకూ మనప్రభుత్వం'

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు గ్రామంలోని సుందరయ్య కాలనీలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీకి మహిళలు అడుగడుగునా హారతులు పట్టారు. వద్దుల వద్దకు ఎమ్మెల్యే వంశీ వెళ్లి స్వయంగా కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా వంశీ ఇంటింటికి వెళ్లారు. ప్రజలతో మమేకమై,ప్రజా సమస్యలు గుర్తించి ఆయనే స్వయంగా రాసుకుని వాటిని తక్షణమే పరిష్కరించే దిశగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు గుడిసె బాలస్వామి,కన్వీనర్ వింత శంకర్‌రెడ్డి, ఎంపీపీ వడ్లమూడి సరోజినీ, సర్పంచ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

'మనకోసం మనం' ట్రస్ట్ కు విరాళం

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లి పంచాయతీ 8వ వార్డు సభ్యురాలు సోమిశెట్టి ఫణి కుమారి రాఘవేంద్రరావు దంపతులు కుమారులు రుషిక్ రాఘవ హరణ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా మనకోసం మన ట్రస్ట్ కు 2000 రూపాయలు విరాళాన్ని సోమ వారం అందజేశారు. అనంతరం స్థానిక సీఎన్ వద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి కేకులు కట్ చేసి పంచిపెట్టారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు శీలం భాస్కర్ రావు పాల్గొన్నారు.

'జగనన్న శాశ్వత భూహక్కు' పై అవగాహన

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు

వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షణ పథకాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని రాష్ట్ర విజిలెన్స్ సెక్రటరీ అపరాజిత సింగ్ పేర్కొన్నారు. మండలంలోని కౌతరం గ్రామంలో మీ భూమి మా హామీ అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లా డుతూ ప్రభుత్వం శాశ్వత భూ హక్కును ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ రహమాన్ సుల్తానా, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఏడిఎస్ గోపాల్ రాజ్, డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ, ఆర్ ఐ అరవింద్, మండల సర్వేయర్ రామకష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కప్పలదొడ్డి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఈనెల 6 వ తేదీన జరిగిన సబ్ జూనియర్స్ క్యాటగిరి ఫైనల్ సెలక్షన్ లో కప్పలదొడ్డి గ్రామానికి చెందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో వి. రేవతి, పి పావని, బాలురు విభాగంలో జి. బాబి, ఎస్ ఫణి కుమార్ లు ఎంపికయ్యారు. ఈనెల 11, 12,13 వ తేదీలో ప్రకాశం జిల్లా లో చేవూరులో జరిగే అంతర్ జిల్లాల బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో ఈ నలుగురు పాల్గొంటారు. ఒకే గ్రామం నుంచి నలుగురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పీడీ పాండురంగారావు, జాతీయ క్రీడాకారుడు ప్రభు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : రోడ్డు ప్రమాదంలో చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్‌కు గాయాలైన సంఘటన సోమవారం రామానగరం పెట్రోల్ బంకు వద్ద జరిగింది.వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయితీ రామానగరం పెట్రోల్ బంకు వద్ద ఎదురుగా వస్తున్న సైక్లిస్టును తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పి కానిస్టేబుల్ గొరిపర్తి జగ్గయ్య కిందపడగా గాయాలయ్యాయి. ప్రమాద సంఘటన తెలుసుకున్న చల్లపల్లి ఎస్సై డి సందీప్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ కానిస్టేబుల్ ను ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం సిఐ బి రవికుమార్ పరివేక్షణలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆదర్శ రైతు తాతా మాధవరావు మృతి

ప్రజాశక్తి-పెడన : ప్రముఖ ఆదర్శ రైతు అజాత శత్రువు తాతా మాధవరావు (90) మృతిచెందారు. రైతు బంధువునిగా ఆయనకు మండలంలో పేరు ఉంది. వ్యవసాయంలో ఆదర్శ రైతుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. రామరాజు ఛానల్ కు ఆయన దత్తపుత్రుడు. ఈ ఛానల్ పరిధిలో ఉన్న వందలాది ఎకరాల ఆయకట్టుకు ఆయన ఆదర్శనీయుడు. ఈ ప్రాంత రైతులకు వ్యవసాయంలో సలహాలు సంప్రదింపులు ఇస్తూ అధిక దిగుడులు రావడానికి కృషి చేశారు. జింజేరు గ్రామానికి చెందిన మాధవరావు వ్యవసాయంలో అప్పట్లోనే ఆధునిక పద్ధతులను అనుసరించారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు తాత బ్రహ్మ విష్ణు మహేశ్వరరావు ప్రస్తుతం నందమూరు సొసైటీకి అధ్యక్షులుగా ఉన్నారు.

రష్యా విప్లవం ప్రపంచ మార్గదర్శనం

ప్రజాశక్తి-గన్నవరం

రష్యా విప్లవం వచ్చి 105 సందర్భంగా గన్నవరం సిపిఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ లెలిన్ నాయకత్వంలో జరిగిన విప్లవం విజయవంతం కావడంతో నిజమేన అధికారం ప్రజలకు దక్కిందని అన్నారు.ఈ అక్టోబర్ విజయం ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం జరుపుకుంటుం దన్నారు. సిపిఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు మాట్లాడుతూ సోవియట్ విప్లవం సమాజానికి నాంది పలికింది అన్నారు.దోపిడినుండి విముక్తి కల్పిస్తు శ్రామిక పీడిత ప్రజల్లో ఆశను విశ్వాసం కలిగించి దన్నారు. ప్రపంచ దేశాలతో సోషలిస్టు వ్యాప్తి చెందినది అన్నారు.ఈ కార్యక్రమంలో బండారు లక్ష్మయ్య, కట్టవరపు విజయరావు, శేషగిరిరావు,ఆర్ రాజేష్, తాటి శివరామ కష్ణ,సామాల విజయ్,సీహెచ్ వెంకటేశ్వరవుతదితరులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీల్లో అనిత ప్రతిభ

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండలంలోని ఎలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న జి. అనిత ఖోఖో 14 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనపర్చింది. జాతీయ స్థాయిలో మహారాష్ట్రలోని సతారా జిల్లా పల్తానా గ్రామంలో జరిగిన పోటీలలో పాల్గొని ప్రశంస పత్రాన్ని పొందింది.ఈ సందర్భంగా అనితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పిఎన్ సోమేశ్వరరావు, విద్యార్థులు తదితరులు అభినందించారు.

ప్రశంసాపత్రాన్ని చూపిస్తున్న అనిత

రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ సమావేశం సోమవారం నూజివీడు రోడ్‌లోని సిఐటియు కార్యాలయం వద్ద జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా అవేర్నేని నంబూద్రి, కార్యదర్శిగా తోట సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా కొలుసు రంగారావు, కోశాధికారిగా వంగపండు రామకష్ణ, కమిటీ సభ్యులుగా ఎర్రబైన కుటుంబరావు, బొమ్మనబోయిన గోవింద రామయ్య, మాత భోగేశ్వరరావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించాలని, రైతు కేంద్రాల్లో మినుము కొలుకోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు డబ్బు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు

హంసలదీవి వద్ద భారీ బందోబస్తు

ప్రజాశక్తి-కోడూరు

కార్తీక పౌర్ణమి సందర్భంగా హంసలదీవి సాగర తీరానికి మంగళవారం వేకువజామున నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తారని వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అవనిగడ్డ డిఎస్పీ మహబూబ్ బాషా తెలిపారు. సోమవారం హంసలదీవి పాలకాయతిప్ప బీచ్ వద్ద మెరైన్ సీఐ వల్లభనేని పవన్ కిషోర్ నేతత్వంలో సాగర తీరాన కార్తీక సోమవారం సందర్భంగా బీచ్ వద్దకు వచ్చిన భక్తులకు పుణ్యస్నానాలు ఆచరించేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవగాహన కల్పించారు. మహిళ భక్తులు పుణ్యస్నానాలు ఆచరించిన తర్వాత దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు.

సిపిఎం పోరుబాట గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాటలో భాగంగా నవంబర్ 12 నుంచి 24 వరకు దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ తెలియజేశారు. ఇబ్రహీం పట్నంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సోమవారం సిపిఎం పోరుబాట గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దేవి కష్ణ మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో స్థానిక సమస్యలు ముఖ్యంగా మంచినీటి సమస్య పరిష్కరిం చాలని, రెండు పూటలా 29 వార్డుల ప్రజలకు సకాలంలో మంచినీరు అందిం చాలని లీకేజీలు అరికట్టాలని ఆయన కోరారు. ఇంటి నిర్మాణం కోసం వేసే ప్లాన్ విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, అవినీతి అక్రమాలను అరికట్టాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఇళ్ల స్థలాలు అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్మించే కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అంతర్గత రోడ్లు మనమత్తులు చేయించాలన్నారు. మున్సిపాలిటీలో ప్రతి బజార్ నుండి చెత్తను సేకరించి ప్రజారోగ్యాన్ని కాపాడాలన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ ప్రజలకు తీవ్రమైన సమస్యగా పరిణమించిన బూడిద కాలుష్యం నివారించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణ కు కషి చేయాలన్నారు ప్రణాళిక బద్ధంగా బూడిద సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇలాంటి మరిన్ని ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టనున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామి కావాలన్నారు.

పోరుబాట గోడపత్రిక ఆవిష్కరిస్తున్న డివి కృష్ణ, తదితరులు

ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి టౌన్ కార్యదర్శి ఎం మహేష్, సభ్యులు చింతల శివ, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, అప్పారావు, వాసు, రమణమ్మ కరుణమ్మ తిరుపతమ్మ నాయుడు నవీన్ గోపి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాబా తనయులు

ఉరుసు మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-ఏ కొండూరు

అలుపెరుగని అన్న దాత గా పేర గాంచి సూఫీ మత గురువుగా సేవా కార్యక్రమాలకు తమ జీవితాన్ని అంకితం చేసి జాతీయస్థాయిలో అవార్డుల పొంది న మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాప్ కాదరి బాబా ప్రధమ ఉరుసు మహొత్సవానికి బాబా స్వగ్రామమైన చీమలపాడులో ఏర్పాట్లను పూర్తి చేసి నట్లు ఏఏఎమ్‌టికే దర్బార్ ద్వితీయ పీఠాధిపతి బాబా వారసుడు అయిన సజ్జద నషిన్ మహమ్మద్ ఖాజా మోహిద్దీన్ షా ఖాదరీ య తెలిపారు. సోమవారం బాబా దర్బార్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనసు మహొత్సవలు ఈనెల 8 9 10 వ తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నెల 8న శుద్ధి స్నానం, 9వ తేదీన గంధం షరీఫ్, 10 వతేదీన దీపారాధన కార్యక్రమాలు జరుగుతాయని, అలానే మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతా యన్నారు. దేశ నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాబా తనయుడు విజయనగరం దుర్గా పీఠాధిపతి మహమ్మద్ ఖలీల్ వుల్ల షా మహమ్మద్ ఖాదర్ బాబు పాల్గొన్నారు

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కంచికచర్ల : కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో శివాలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. కంచికచర్ల మండలం గని ఆత్కూరు శివాలయం నందు కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పలకు అన్నదానం నిర్వహించారు. కంచికచర్ల శివ సాయి క్షేత్రం, పాత శివాలయం లలో ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప దేవాలయంలో పప్పా స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

జల్‌జీవన్‌మిషన్‌తో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చందర్లపాడు : చందర్లపాడు గ్రామంలో రూ.62 లక్షల అంచనా విలువతో "జల జీవన మిషన్" ద్వారా ఇంటింటికి కుళాయి పథకంలో భాగంగా చేపట్టనున్న రక్షిత వాటర్ ట్యాంకు నిర్మాణం, వాటర్ లైన్ ఏర్పాటు పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి సురక్షితమైన మంచినీటిని అందించటమే జలజీవన్ మిషన్ లక్ష్యమని ,జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు అందిస్తామని తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి తాగునీటిని సరఫరా చేయాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తాల పున్నమ్మ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి ముక్కపాటినరసింహారావు ,మండల పార్టీ కన్వీనర్ కందుల నాగేశ్వరరావు,యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు కేవిపీఎస్ మండల మహాసభ వేల్పుల నాగార్జున శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సభకు జిల్లా కేంద్రం నుంచి జిల్లా కార్యదర్శి జి నటరాజు హాజరై మాట్లాడుతూ స్వాతం త్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా దళితుల పరిస్థితి దయనీయంగానే ఉందన్నారు. దళిత వాడల్లో రోడ్లు లేక, వాడుకున్న నీళు పారుదలలేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. మురుగునీటితో దోమలు ఈగలు విపరీతంగా వద్ధి చెంది మలేరియా, టైఫాయిడ్, డెంగు మొదలగు రోగాలతో దళితులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈపరిస్థితులు మారాలని, దళితుల అభివృద్ధికి ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో 4వ సచివాలయం 12వ వార్డ్ ధనంబోర్డు లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ వారికి ఇతర సమస్యలను ఉంటే అడిగి తెలుసుకుని అధికారుల సమక్షంలో పరిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయ భాను మాట్లాడుతూ సంక్షేమం, అభివద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నా రన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని, అవినీతికి అక్రమాలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా బటన్ నొక్కి డెబిట్ ద్వారా లబ్ధిదారులకు పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు తెలిపిన పైపులైను, బోర్లు మరమ్మత్తులు, డ్రైన్లు ఏర్పాటుకు సంబంధించి సమస్య లను పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. నిరంతరం వెలుగుతున్న వీధిలైట్లు పరిశీలించడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవానీ ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను

శిశు సంరక్షణ అందరి బాధ్యత :జడ్జి

ప్రజాశక్తి -నందిగామ

శిశు సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నందిగామ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ రాజ్యం పేర్కొన్నారు. శిశు సంరక్షణ దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ జడ్జి లక్ష్మీ రాజ్యం ప్రసంగిస్తూ శిశు సంరక్షణ కు ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చిందని , శిశువులకు పౌష్టికాహార లోపం వల్ల అనేక మంది మత్యువాత పడుతున్నారని తెలిపారు. శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జగతికి మూలం మహిళలని పేర్కొన్నారు. మహిళలను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఏజిపి మట్టా ప్రసాదు, మాజీ ఏజీపీ బొందలపాటి రామకష్ణ, దర్శి అర్జున్, గ్రామ సర్పంచి పెసరమల్లి సురేష్, మాజీ సర్పంచి మంచాల చంద్రశేఖర్, న్యాయవాదులు ఝాన్సీ, మన్నెం నారాయణరావు, దాదా హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న నందిగామ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం

ఆందోళన చేస్తున్న దృశ్యం

పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు : తాము సాగుచేసుకుంటున్న భూము లను రెవెన్యూ రికార్డులలో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మం జూరు చేయాలని గ్రామ సచివాలయం ముందు ఆందోళన చేసినా అధికారులకు చీమ కుట్టినట్లుగా కూడా లేకపో వడంతో రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద దళితులు ఆందోళన చేశారు. ఎర్రమాడు గ్రామానికిచెందిన దళి తులు సిపిఎం ఆధ్వర్యంలో ఎర్రజెండాలు చేతపట్టి తిరువూరులోని ఆర్ డిఓ కార్యాలయం వద్ద పెద్దఎత్తున సోమవారం ధర్నా చేశారు. 30 ఏళ్ళ క్రితం తమ కు ప్రభుత్వం సీలింగ్ భూములు మంజూరు చేసి పట్టాలు ఇచ్చిందని, కానీ అప్పటినుండి తమ పేరుతో భూము లను రెవెన్యూ రికార్డులలో ఎక్కించలే దని ఆర్ డిఓకు దళితులు మొరపెట్టు కున్నారు. దీనివల్ల తమకు ప్రభుత్వం కల్పించే రాయితీలు, పథకాలు దక్క టం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మీరైె నా తమకు న్యాయం చేయాలని ఆర్ డిఓకు, అనంతరం తహశీల్దార్ కు విన తిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాంబా రు వెంకటేశ్వర్లు, నాయకులు ప్రభాకర రావు, ఎస్వీ.భ ద్రం, బి.జె.సుందరరా వు, తాటికొండ వెంకటేశ్వర్లు, సిహెచ్. సురేష్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరావు, గ్రామ పెద్దలు, కొత్తపల్లి నాగేశ్వరరావు, గంధం రామా రావు, కె.బాలసౌరి, దొడ్డా నానయ్య పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు గజ్జలు అందించాలని వినతి

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న డప్పు కళాకారులకు అందరికీ గజ్జలు, డ్రెస్సులు, తదితర వస్తువులు త్వరగా అందజేయాలని డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎంపీడీవో వైపిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. 11 గ్రామాల్లో కళాకారులకు డబ్బులు కూడా అందలేదని డబ్బులతో పాటు అవసరమైన ఇతర వస్తువులు అందజేయాలని ఆ వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి సీతారాంరెడ్డి, కోట కళ్యాణ్, జానపాటి వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల డప్పు కళాకారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

జిల్లా వార్తలు 5

మంగళవారం 8 నవంబర్ 2022

పెద్దల ఆక్రమణ భూములకు రిజిస్ట్రేషన్లు : వ్యకాస

ప్రజాశక్తి-గుడివాడ

ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న పెద్దలు తాజాగా వాటిని రిజిస్ట్రేషన్లు చేయించుకుంటూ క్రమబద్ధీకరణ చేసుకుంటున్నారని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి మురాల రాజేష్ విమర్శించారు. గుడివాడలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 100 సంవత్సరాల తర్వాత సర్వే నిర్వహిస్తున్నామనీ, పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇస్తామని చెబుతోందన్నారు. జిల్లాల వారీగా గ్రామాల్లో సమగ్ర సర్వే జరుగుతోందన్నారు. సందులో సడేమియా అన్న చందంగా మరో పక్కన గతంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న పెద్దలు దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకుంటూ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను పొందుతున్నారన్నారు. ఏలూరు జిల్లా చాట్రాయి మండలం సోమవారం గ్రామంలో సర్వే నం.355 / 7 , 44 ఎకరాల భూమిని విసన్నపేట రిజిస్టర్ ఆఫీసులో దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. గతంలో ఈ భూములను పేదలకు పంచాలని అడిగితే పంచమని అటవీశాఖ భూములను పంచటం కుదరదన్నారని పేర్కొన్నారు. తాజాగా భూస్వాములు అటవీభూములనే రిజిస్ట్రేషన్ చేయించుకుంటుంటే అధికార యంత్రాంగం పట్టించుకోవటం లేదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి పాల్గొన్నారు.

గడువు ముగిసినా కుర్చీలు వదలరా? : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం గడువు ముగిసిన కుర్చీలు వదలడం లేదని టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, బచ్చు రఘునాథ్, బర్మా శ్రీనివాసరావు, కొల్లూరి ఇమ్మానియేల్, యలవర్తి చిన్నా, గరికపాటి హరిబాబు ఖండించారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవి కాలం ముగిసి దాదాపు ఆరు నెలలు దాటినప్పటికీ నేటికి కూడా ఆ పాలకవర్గ సభ్యులు ఆ కుర్చీలు వదలటం లేదని విమర్శించారు. తాము ఇంకా ఆ పదవుల్లోనే ఉన్నామంటూ ప్రభుత్వ కార్యక్రమాల్లో అతిథులుగా పాల్గొంటూ ప్రభుత్వం నిర్మించే భవనాల శంకుస్థాపన సమయంలో వేసే శిలాఫలకాలలో సైతం తమ పేర్లను వేయించుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లలో దందాలు సాగిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఆచార్య ఎన్జీరంగా 122వ జయంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

స్వాతంత్ర సమరయోధులు, రైతు సంఘం నాయకులు, కీర్తిశేషులు ఎన్జీరంగా 122వ జయంతిని గాంధీ క్షేత్రంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద ఎన్జీరంగా చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పుల్లగోరు రాజేంద్రరావు, బండే రాఘవ, యలవర్తి చిన్నా, భోగాది బసవపున్నయ్య, కొల్లూరి వాసు, బట్టు పెద్ద నరసింహారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-పెడన

సార్వా పంటకు సంబంధించి ధాన్యం సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు పెనుమల్లి సర్పంచ్ గరికపాటి రామానాయుడు తెలిపారు.రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం నేరుగా రైతు భరోసా కేంద్రంనికి తీసుకురావాలని కోరారు.

నష్ట పరిహారం అందేలా చూడాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రభుత్వ అధికారులు, తహశీల్దార్ డిజిటల్ సంతకం తొలగించటం వలన రైతులమైన తమకు పంట రుణాలు, పీఎం కిసాన్, రైతు భరోసా, పంటల భీమా, పంట నష్టపరిహారం లాంటి ప్రభుత్వ పథకాలు వర్తించటం లేదని కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కొల్లూరు మండలం చింతల్లంక, సుగ్గున లంక గ్రామాల సన్న , చిన్న కారు రైతులు కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కు వినతి పత్రం అందజేశారు. బాపట్ల జిల్లా కొల్లూరు మండలం చింతల్లంక, సుగ్గున లంక గ్రామాల సన్న , చిన్న కారు రైతులమైన తమకు కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం లంకపల్లి లంక రెవిన్యూ గ్రామం పరిధిలోని సర్వే నెంబర్లు కలిగిన 1,2,3,4,5,6,7,8,9,10,11,12,18,19,20,2 1,22 పట్టా భూములకు సంబంధించి 2016 సంవత్సరం నుండి ప్రభుత్వ అధికారులు తహశీల్దార్ డిజిటల్ సంతకం తొలగించటం వలన రైతులమైన తమకు పంట రుణాలు, పీఎం కిసాన్, రైతు భరోసా, పంటల భీమా, పంట నష్టపరిహారం లాంటి ప్రభుత్వ పథకాలు వర్తించటం లేదనిన్నారు. తహశీల్దార, కలెక్టర్ కార్యాలయాలు చుట్టూ అనేక సంవత్సరాల నుండి తిరుగుతున్నా నేటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఏడాది జూలై నెలలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో వినతి పత్రం ఇచ్చామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో మళ్లీ వినతిపత్రాన్ని ఇచ్చామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో అధికారులకు వినతిపత్రాన్ని అందించామన్నారు. అధికారులు మాట్లాడుతూ సంబంధిత తహశీల్దార్‌తో మాట్లాడి వారం రోజుల్లోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, కౌలురైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు తోడేటి సురేష్, రైతులు తోడేటి నాగమల్లేశ్వరావు, బంద్రపల్లి ఏబు, ఈపూరికపానందం,టి సుధాకర్, తోడేటి ఆశోక్ బాబు,సుగున శ్రీకృష్ణయ్య, టి.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

వైభవంగా కోటి వత్తికా దీపోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం కోటి వత్తికా దీపోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధ దంపతుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ధర్మకర్త సుధతోపాటు ఆలయ నిర్వాహకులు పి.వీరారెడ్డి, విజయలక్ష్మి , కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు, సుమలత, ప్రసన్న, సుజాత, కృష్ణవేణి, హరిణి, ఇతర కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు , గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోటి వత్తికా దీపోత్సవంలో పాల్గొన్న వారికి అవసరమైన పూజా సామాగ్రిని ఆలయ ధర్మకర్తలు కృష్ణారెడ్డి, సుధ దంపతులు ఉచితంగా అందచేశారు. మహాక్షేత్రంలో నిర్వహించిన కళ్యాణం, పౌర్ణమి, ఇతర ముఖ్యమైన సేవల్లో పాలు పంచుకున్న భక్తుల పేర్లను లాటరి ద్వారా ఎంపిక చేసి ఈసారి లక్ష వత్తుల అఖండాలు 108 వెలిగించే అవకాశాన్ని కల్పించారు. కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకుని మహాక్షేత్రంలో గురువారం ఉదయం అభిషేకం, అర్చన కైంకర్యాలు, ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మహాక్షేత్రంలో వైఖానస భగవత్‌శాస్త్రానుసారంగా కార్తీక మాసం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కోటి వత్తికా దీపోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో 108 లక్ష వత్తుల అఖండాలతో పాటు ,ఒక్కో ప్రమిదలో 365 వత్తులతో దీపోత్సవాన్ని నిర్వహించారు. కార్తీక వనసోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అంకరించారు.

నూతన సేవలు ఆరంభం

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని డోకిపర్రు మహాక్షేత్రంలో సోమవారం నుంచి సహస్ర దీపాలంకరణ సేవ, అద్దాల మండపాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ప్రారంభించారు. చంద్రగ్రహణం నేపథ్యంలో మంగళవారం ఉదయం 8 నుంచి రాత్రి 7.30 గంటల వరకు డోకిపర్రు మహాక్షేత్రాన్ని మూసి ఉంచుతారు.

వెంకటరత్నం కుటుంబానికి మండలి పరామర్శ

వెంకటరత్నం కుటుంబ సభ్యులను పరామర్శించిన బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన బండి వెంకటరత్నం కుటుంబ సభ్యులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సోమవారం పరామర్శించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుద్ధప్రసాద్ వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులకు వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ మండల పరిధిలోని జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్‌చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దార్‌ను కలిసి జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి లబ్ధిదారులే ఇల్లు కట్టుకునే విధంగా వారిపై ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇచ్చిన నివేశనా స్థలాల్లో రహదారులు నిర్మాణం చేయకపోగా ఇల్లు కట్టుకోవాలంటే కావాల్సిన ఇనుము, చిప్స్, సిమెంటు, ఇతర మెటీరియల్ తరలించుకోవడానికి ఏమాత్రం అవకాశం లేకపోవడంతో అదనపు ఖర్చు పెరిగిపోతుందని లబ్ధిదారులు వాపోతున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన ఇసుకను డంపింగ్ యార్డ్‌లో కాకుండా నేరుగా వారి గృహాలకే తోలుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించకుండా ఇల్లు కట్టుకోవాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యా సం చిట్టిబాబు, బండే రాఘవ, మండలి రామ్మోహనరావు, ఘంటసాల రాజమోహనరావు, చెన్ను గాంధీ, కొల్లూరి ఇమ్మానియేల్, అవనిగడ్డ ప్రకాశం, బర్మా శ్రీనివాసరావు, కోట సాయి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

బాలలకు ప్రతిభా పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఈనెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ క్షేత్రం కమిటీ, దివి సీమ లలిత కళా సమితి, దివి బాలల నంద సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘాల ప్రతినిధులు తెలిపారు. 13న ఉదయం 10 గంటలకు గాంధీ క్షేత్రంలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వకృత్వంలో 'నాకు నచ్చిన పుస్తకం' పై పోటీ ఉంటుందని పేర్కొన్నారు. నెహ్రూ జీవిత చరిత్రపై వ్యాసరచన, మా గ్రామంలో నాకు నచ్చిన ప్రదేశంపై చిత్రలేఖనం పోటీ ఉంటుందన్నారు. పాటలు, పద్యాలు పోటీలు కూడా ఉంటాయని తెలిపారు. 14న ఉదయం 10 గంటలకు దేశభక్తి గేయాలు పోటీలు ఉంటాయని తెలిపారు. పెద్ద పద్యాలు రెండు గాని చిన్న పద్యాలు మూడు గానీ పాడాలని వాటిని రాగయుక్తంగా పాడాలన్నారు. పాటల్లో పాల్గొనేవారు 8 9 10 వ తరగతి విద్యార్థులు సీనియర్ విభాగం గాను 5, 6,7 తరగతులకు సంబంధించిన విద్యార్థులు జూనియర్ విభాగంగాను నిర్ణయించినట్లుగా వివరించారు. ఒక్కో పాఠశాల నుండి ఒక్కో విభాగానికి ముగ్గురు విద్యార్థులు చొప్పున పాల్గొనాలని కోరారు.

అందరికీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

కపిలేశ్వరపురం పిహెచ్‌సి డాక్టర్ మృదుల

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలోని ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందించటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మదుల అన్నారు. సోమవారంనాడు మండలంలోని హనుమంతపురం సచివాలయంలో 104 సిబ్బంది వైద్య సేవలను అందించారు. పలువురు రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వ్యాధులు రాకుండా మందులు పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలు ఆకుకూరతోపాటుగా పాలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరబోవన్నారు. ప్రతిఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. సచివాలయం, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న డాక్టర్ మృదుల

యూనియన్ బ్యాంక్‌ను తరలించొద్దని నిరసన

ఎజిఎం రమేష్‌తో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

ప్రజాశక్తి-విజయవాడ: మధురానగర్ యూనియన్ బ్యాంక్‌ను మాచవరం బ్రాంచ్‌కు తరలించవద్దని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, ఖాతాదారులు సోమవారం ఆందోళన నిర్వహించారు. ప్రజలు నిర్వహిస్తున్న న్యాయమైన పోరాటానికి ఆపార్టీ సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు పి కృష్ణమూర్తి సంబంధిత బ్యాంక్ ఎజిఎం రమేష్‌తో మాట్లాడారు. స్థానిక ఖాతాదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని యూనియన్ బ్యాంక్‌ను మధురానగర్ నుంచి మాచవరంనకు తరలించ వద్దని కృష్ణమూర్తి పేర్కొన్నారు. ప్రజల అవసరాలు పెరిగే కొద్దీ బ్యాంక్ సేవల విస్తరణ పెంచి, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాల్సిన పరిస్తితుల్లో, వాటిని దూరం చేయడం దారుణమని కృష్ణమూర్తి అన్నారు. ఖాతాదారుల కోర్కెలకు భిన్నంగా యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌ను మార్చినట్లయితే ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఖాతాదారులు, ప్రజలు పాల్గొన్నారు.

విఎంసి 'స్పందన'కు 29 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ: స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. పట్టణ ప్రణాళిక విభాగంనకు సంబంధించి 11 అర్జీలు, ఇంజనీరింగ్‌కు సంబంధించి 10, పబ్లిక్ హెల్త్ విభాగం 1, యుసిడి ఆరు, రెవెన్యూ ఒకటి అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. నగరంలోని మూడు సర్కిల్స్ కార్యాలయాల్లో జోనల్ కమిషనర్ల అధ్యక్షతన స్పందన కార్యక్రమం జరిగింది.

బాధితురాలికి పరామర్శ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పాత రాజరాజేశ్వరిపేటలో నివాసం ఉండే ఏడేళ్ల బాలికపై 48 సంవత్సరాల వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన సంఘటనపై దిశ పోలీసులు ఆదివారం రాత్రి కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చాంద్ బాష

దంపతులు ఇళ్లల్లో వంట పనులు చేస్తుంటారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. ఇంటి పక్కనే ఉంటున్న ముంబైకి చెందిన హఫీజ్‌ను భార్య వదిలేసి పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో హఫీజ్ ఒక్కడే ఉంటూ వండ్రింగి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ నెల 6వ తేదీ ఆదివారం పక్క ఇంట్లో ఉన్న బాలికకు బొమ్మలు కొనుక్కునేందుకు డబ్బులు ఇస్తానని నమ్మబలికి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక ఏడ్చుకుంటూ తల్లికి వచ్చి చెప్పింది. ఈలోగా పరారవుతున్న హఫీజ్‌ను స్థానికులు పట్టుకుని కొత్తపేట పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. వారు దిశ పోలీసులకు అప్పగించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దిశ పోలీసులు హఫీజ్‌ను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలికను పరీక్షల నిమిత్తం పాత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, పశ్చిమ సిటీ కార్యదర్శి జి.ఆదిలక్ష్మి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, ఎపి మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవాని బాలికను పరామర్శించారు.

భవానీపురం సైన్సు సెంటర్‌లో ఆకట్టుకున్న స్కైవాచ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: నేడు చంద్రగ్రహణం ఏర్పడనున్న దష్ట్యా సోమవారం సాయంత్రం విజయవాడ భవానీపురం ప్రాంతీయ కేంద్రం సైన్సు సెంటర్ ఆధ్వర్యంలో స్కై వాచ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ స్కై వాచ్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఇంగ్లాండ్ నుండి వచ్చినటువంటి సైంటిస్ట్ స్వాన్‌తో పాటు మన రాష్ట్రానికి చెందిన సైంటిస్ట్‌లు రాధాకష్ణ, ఉమా, పద్మా, మోహన్ మొదలైన వారు పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఈ స్కై వాచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మెంబర్ సెక్రటరీ అపర్ణ మరియు అప్‌కాస్ట్ సిబ్బంది మూడు టెలిస్కోప్ ద్వారా జూపిటర్ సన్నీ మరియు చంద్రుడు గ్రహాలను పూర్తి విభాగాలతో చూపించారు. పిల్లలందరూ సేకరి చుట్టూ ఉండే రింగును అలాగే జూపిటర్‌కి అనుబంధంగా ఉండే నాలుగు చంద్రుడిలో కూడా చూసి చాలా సంతప్తి పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఎస్ఎన్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, నేతాజీ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు సుమారు 250 మంది పాల్గొన్నారు. మంగళవారం జరిగే చంద్రగ్రహణం సందర్భంగా ముందస్తుగా ఏర్పాటుచేసిన ఈ స్కై వాచ్‌ను విద్యార్థులు, తల్లిండ్రులు వీక్షించి ఖగోళంలో ఏర్పడినటువంటి ఈ గ్రహాలు చూసి వింతైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అప్‌కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఢిల్లేశ్వరరావు, జిల్లా కో-ఆర్డినేటర్ మైనం హుస్సేన్, అప్ కాస్ట్ ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ధాన్యం సేకరణలో బాలారిష్టాలు

తక్కువకు కొనుగోలు చేసి లాభాలు పొందుతున్న మిల్లర్లు కొందరికి ఈ విధానం మింగుడుపడటం లేదు. పూర్వ విధానంలోనే ధాన్యం సేకరణకు అవకాశం కల్పించాలని మిల్లర్లు విజ్ఞప్తి చేసినట్లు పెనమలూరు ఎంఎల్‌ఏ పార్థసారధి ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో బహిర్గతం చేశారు.

బ్యాంకు గ్యారెంటీ జాప్యం

నవంబర్ రెండో వారం నుంచి జిల్లాలో ధాన్యం మార్కెట్‌కు వస్తుంది. ఈ లోపుగానే కస్టమ్స్ రైస్ మిల్లింగ్ చేసే మిల్లులు వర్కింగ్ సామర్థ్యానికి అనుగుణంగా నగదు డిపాజిట్ చేసి బ్యాంకు గ్యారెంటీ తీసుకోవాలి. ఈ వివరాలను పౌరసరఫరాల సంస్థలో నమోదు చేయించుకోవాలి. అయితే ఇప్పటి వరకు జిల్లాలోని ఒక్క మిల్లు యజమాని కూడా బ్యాంకు డిపాజిట్ చెల్లించలేదు.

కార్మికులు తక్కువ... పర్యవేక్షకులు ఎక్కువ!

కనీసంగా మరో 1500 మంది శానిటేషన్ కార్మికులు అవసరమని డివిజన్ల వారీగా శానిటరీ ఇనిస్పెక్టర్లు పలు సందర్భాల్లో ఇచ్చిన నివేదిక ప్రకారం భర్తీ చేయాల్సి ఉన్నా...ఆ దిశగా అధికారులు చర్యలు శూన్యం. అధ్వానంగా తయారయిన పారిశుధ్య మెరుగుదలకు కనీసం 120 మంది శానిటేషన్ కార్మికులను భర్తీ చేసుకోవాలని విపక్షాల ఒత్తిడి కారణంగా కౌన్సిల్‌లో అధికార వైసిపి చేసిన తీర్మానానికి ఏడాది గడిచినా నేటికీ అతీగతీలేకుండా పోయింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కో మైక్రోప్యాకెట్‌కు (300 నుంచి 350 ఇళ్లకు) రెండున్నర మంది చొప్పున కార్మికులతో పని చేయించాలని ప్రభుత్వ నిబంధనలు తెలుపుతున్నా...ముగ్గురు కార్మికుల చొప్పున పని చేయిస్తున్నామని సంబంధిత అధికారులు వివరిస్తున్నారు. పని స్వభావంలో చోటుచేసుకున్న మార్పులు (పొడి చెత్త, తడిచెత్త వేరు చేయడం), పెరిగిన చెత్త, వ్యర్థాలు, పెరిగిన వీధులు, అధ్వాన్నపు డ్రైయిన్లు, ఒకే కార్మికుడు పలు రకాల పనులు చేయాల్సి రావడంతో మైక్రోప్యాకెట్ విధానం ఆచరణలో శానిటేషన్ మెరుగుపడకపోగా, కుంటుపడుతున్న పరిస్థితి నెలకొంది. నగరంలో పారిశుధ్య మెరుగుదలకు కార్మికుల సంఖ్యను పెంచడంతో పాటు పరికరాలు, నిధులు, సైంటిఫిక్ డంపింగ్ యార్డుపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522510
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్‌ని రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి ది. 31-03-2021 వరకు రావలసిన **బకాయి మొత్తము రూ. 50,21,481.43/- (అక్షరాలా యాభై లక్షల ఇరవై ఒక్క వేయి నాలుగు వందల ఎనభై ఒక్క రూపాయి నలభై మూడు పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 12-12-2022న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఋణగ్రహీత వివరములు : 1) మెస్సర్స్ శ్రీ కనకదుర్గ ట్రేడర్స్, ప్రొ॥ ఆలూరి సతీష్ బాబు, ప్లాట్ నెం. 120, ఎలీప్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, సూరంపల్లి, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా - 521212. **2) శ్రీ ఆలూరి సతీష్ బాబు,** తండ్రి : విష్ణు వర్ధనరావు, కాశనపల్లి, అడవినెక్కలం, కృష్ణా జిల్లా, ఎపి - 521212. **3) శ్రీమతి కోడూరు కనకదుర్గ,** భర్త : సత్యనారాయణ, డి.నెం. 48-12-8, రాజేశ్వరి నిలయం, కె హోటల్ ప్రక్కన, రింగ్ రోడ్డు, గుణదల, విజయవాడ - 520004

స్థిరాస్తి వివరములు

శ్రీమతి కోడూరు కనకదుర్గ, భర్త : సత్యనారాయణ గారి పేరట కృష్ణా జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు పంచాయితీ, డోన్ ఆత్కూరు పంచాయితీ, ఇండస్ట్రియల్ నిమిత్తం జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ GOMS నెం. 244, యంఎ తేది 07-04-2000 ప్రకారం ఆర్.ఎస్.నెం. 108/1ఇ కి దక్షిణ, పడమర కార్నర్ వైపుకి ఉన్న ఎకరా 0.50 సెంట్ల సెరి మెరక భూమి. **హద్దులు : తూర్పు :** కందియల సాంబశివరావు గారి భూమి, **దక్షిణం :** మార్గం కొంత వరకు హక్కుదారుకి మరియు కొంతమేరకు హక్కుదారి భూమికి చెందుతుంది. **పడమర :** హక్కుదారుని భూమి, **ఉత్తరం :** కడియాల సాంబశివరావు గారి భూమి.

రిజర్వుధర (రూ.): 2,17,90,000/- ధరావత్తు ధర (రూ.): రూ. 21,79,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www. unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID:arb.vijayawada@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

తేది : 05-11-2022
ప్రదేశం : ANU క్యాంపస్, గుంటూరు

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
శ్రీ కృష్ణ నిలయం, విజయబ్యాంక్ పైన, గవర్నర్‌పేట.
జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజి ప్రక్కన, మొఘల్‌రాజపురం.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25.11.2022 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 497.38 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

మహారాజశ్రీ తణుకు 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
I.A.No. 163/2022 :: O.S. No. 63 of 2016
తమ్మిరెడ్డి సత్యనారాయణ మూర్తి ... పిటీషనర్ / వాది
వీరవల్లి నాగశ్రీనివాస్ అండ్ అదర్స్
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
8) వీరవల్లి లక్ష్మి కళ్యాణి, భర్త లేట్ నాగ శ్రీనివాస్
9) వీరవల్లి రమ్య శ్రీ సత్య, తండ్రి లేట్ నాగ శ్రీనివాస్
10) వీరవల్లి హర్ష శ్రీ సత్య, తండ్రి లేట్ నాగ శ్రీనివాస్
11) వీరవల్లి శ్రీ సత్య అంజలి, తండ్రి లేట్ నాగ శ్రీనివాస్
అడ్రస్ డోర్ నెంబర్ 7-48, పద్మజా హోటల్, అర్.టి.సి. కాంప్లెక్స్ ఎదురుగా, పైడిపర్రు-534211. తణుకు మండలం, ప.గో.జిల్లా, తణుకు 4వ అదనపు జిల్లా జడ్జి కోర్ట్ పరిధి
పిటిషనర్ / వాది దాఖలు చేసిన ప్రకటన
పై నెంబర్ గ్రంధంలో పిటిషనర్, 1వ ప్రతివాది చనిపోయి నందున జరిగిన ఎబేట్మెంట్‌ను సెట్ ఎ సైడ్ చేయమని దాఖలు చేయగా శ్రీ కోర్ట్‌వారు మీకు నోటీస్ ఆర్డర్ వేయగా, మీరు కావాలని అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్ట్‌వారు మీకు నోటీస్ అమలు నిమిత్తం పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున మీరు 30-11-2022వ తేదిన ఉదయం గం. 10-30 లకు శ్రీ కోర్ట్‌వారి ముందు మీరు స్వయముగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న తెలియచేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా పై కోర్ట్‌వారు తీర్మానం చేయురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
ఐనంపూడి కామేశ్వరరావు, ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి
న్యాయవాదులు, తణుకు

మహారాజశ్రీ తణుకు 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
I.A.No. 162/2022 :: O.S. No. 63 of 2016
తమ్మిరెడ్డి సత్యనారాయణ మూర్తి ... పిటీషనర్ / వాది
వీరవల్లి నాగశ్రీనివాస్ అండ్ అదర్స్
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
8) వీరవల్లి లక్ష్మి కళ్యాణి, భర్త లేట్ నాగ శ్రీనివాస్
9) వీరవల్లి రమ్య శ్రీ సత్య, తండ్రి లేట్ నాగ శ్రీనివాస్
10) వీరవల్లి హర్ష శ్రీ సత్య, తండ్రి లేట్ నాగ శ్రీనివాస్
11) వీరవల్లి శ్రీ సత్య అంజలి, తండ్రి లేట్ నాగ శ్రీనివాస్
అడ్రస్ డోర్ నెంబర్ 7-48, పద్మజా హోటల్, అర్.టి.సి. కాంప్లెక్స్ ఎదురుగా, పైడిపర్రు-534211. తణుకు మండలం, ప.గో.జిల్లా, తణుకు 4వ అదనపు జిల్లా జడ్డి కోర్ట్ పరిధి
పిటిషనర్ / వాది దాఖలు చేసిన ప్రకటన
పై నెంబర్ గ్రంధంలో పిటిషనర్, మిమ్ములను 1వ ప్రతివాది వారసులుగా అనగా దావా నందు 8 టు 11 ప్రతివాదులుగా చేర్చమని దాఖలు చేసిన పిటిషనలలో చేయగా శ్రీ కోర్ట్ వారు మీకు నోటీస్ ఆర్డర్ వేయగా, మీరు కావాలని అందుకొనక కాలయాపన చేయుచు న్నందున శ్రీ కోర్ట్‌వారు మీకు నోటీస్ అమలు నిమిత్తం పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున మీరు 30-11- 2022వ తేదిన ఉదయం గం. 10-30లకు శ్రీ కోర్ట్‌వారి ముందు మీరు స్వయముగా కానీ వకీలు ద్వారా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న తెలియచేసు కొనవలెను. లేనిచో మీ పరోక్షముగా పై కోర్ట్‌వారు తీర్మానం చేయురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
ఐనంపూడి కామేశ్వరరావు, ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి
న్యాయవాదులు, తణుకు

మహారాజశ్రీ తణుకు 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
I.A.No. 161/2022 :: O.S. No. 63 of 2016
తమ్మిరెడ్డి సత్యనారాయణ మూర్తి ... పిటీషనర్ / వాది
వీరవల్లి నాగశ్రీనివాస్ అండ్ అదర్స్
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
8) వీరవల్లి లక్ష్మి కళ్యాణి, భర్త లేట్ నాగ శ్రీనివాస్
9) వీరవల్లి రమ్య శ్రీ సత్య, తండ్రి లేట్ నాగ శ్రీనివాస్
10) వీరవల్లి హర్ష శ్రీ సత్య, తండ్రి లేట్ నాగ శ్రీనివాస్
11) వీరవల్లి శ్రీ సత్య అంజలి, తండ్రి లేట్ నాగ శ్రీనివాస్
అడ్రస్ డోర్ నెంబర్ 7-48, పద్మజా హోటల్, అర్.టి.సి. కాంప్లెక్స్ ఎదురుగా, పైడిపర్రు-534211. తణుకు మండలం, ప.గో.జిల్లా, తణుకు 4వ అదనపు జిల్లా జడ్డి కోర్ట్ పరిధి
పిటిషనర్ / వాది దాఖలు చేసిన ప్రకటన
పై నెంబర్ గ్రంధంలో పిటిషనర్, మిమ్ములను 1వ ప్రతివాది వారసులుగా అనగా దావా నందు 8 టు 11 ప్రతివాదులుగా చేర్చమని దాఖలు చేసిన పిటిషనలో జరిగిన 1వ సంవత్సరం 10 నెలల 19 రోజులు ఆలస్యంను క్షమించమనని కోరుచూ పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్ట్‌వారు మీకు నోటీస్ ఆర్డర్ వేయగా, మీరు కావాలని అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్ట్‌వారు మీకు నోటీస్ అమలు నిమిత్తం పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున మీరు 30-11- 2022వ తేదిన ఉదయం గం. 10-30లకు శ్రీ కోర్ట్‌వారి ముందు మీరు స్వయముగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న తెలియచేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా పై కోర్ట్‌వారు తీర్మానం చేయురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
ఐనంపూడి కామేశ్వరరావు, ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి
న్యాయవాదులు, తణుకు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు, అమలాపురం
O.S. No. 15/2019
Between:
మోరం శ్రీకాంత్ -వాది
AND
దేవత లక్ష్మి -ప్రతివాది
పేపరు ప్రకటన అమలు నిమిత్తం
ప్రతివాది: దేవత లక్ష్మి, W/o. సాయిరామ్, D.No. 10-127, చౌదరి పేట, అశోక్‌నగర్, విజయవాడ మండలం, కృష్ణా జిల్లా.
పై నంబరు దావాలో O.S. 15/2019 లో మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను మీకు అమలు జరిగియుండుట లేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారము ఈ పేపరు ప్రకటన ద్వారా ప్రతివాది అయిన మీకు తెలియపరచుచున్నాము. **వాయిదా: 15-11-2022వ తేదీన** మీరు స్వయంగా గాని, మీరు ప్లీడరు గారు ద్వారా గాని వచ్చి **10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క అభ్యంతరములు తెలియపరచుకోవలెను. లేనిచో పరోక్షముగ తీర్మానితులు అవుదురు.
వాయిదా: 15-11-2022
సమయం: 10.30 ని॥లకు
కె.మల్లపరాజు
కె.ఎస్.శ్రీరామ్
వాది అడ్వకేట్స్, అమలాపురం

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 82/2021
Between:
Kasi Devid Raju, S/o. Rama Swami, Hindu, age 45 years, Coolie, R/o. D.No. 1-77, Vemagirigattu, Vemagiri Village, Kadiyam Mandal, E.G.District, RJY, J.C.J. 533126. ***...Petitioner***
AND
J.P.Chandra Rao and Others
...Respondents
R-2: V.Nagamani, D/o. Krishna, Hindu, age 25 years, Owner of Car bearing No. AP 31 AW 3799, R/o. D.No. 4-6/2, Uppar Bazar, S.E.R. Center, Prasadampadu, Vijayawada Rural, Krishna District 521108.
...2nd Respondent
పై నంబరు MVOP లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-11-2022 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై MVOP లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు MVOP ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.వి.రమణారావు
రాజమండ్రి **ఆర్.మైథిలి**
07-11-2022 అడ్వకేట్స్, రాజమండ్రి

వడ్డాది యువకిరణ్‌కు అభినందన

ప్రజాశక్తి-ఉయ్యూరు

విద్యతో పాటు క్రీడలకు సముచిత ప్రాధాన్యత నిచ్చి జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పిఎస్‌విఎన్ శారద అన్నారు. తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్శిటీ చెన్నైలో అక్టోబరు 29 నుంచి 31 వరకు జరిగిన 16వ జాతీయ ఫ్లోర్‌బాల్ చాంపియన్‌షిప్-2022 పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి తిరిగి వచ్చిన పాఠశాల 9వ తరగతి విద్యార్థి వడ్డాది యువకిరణ్ సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అభినందించారు. క్రీడల్లో ప్రావీణ్యత సంపాదించి మరిన్ని జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులు జీవీ రమణ, సీహెచ్ సుధాకర్, అధ్యాపకులు అభినందించారు.

ఉద్యోగ నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-కలెక్టరేట్

జిల్లా విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ ద్వారా మూగ, బధిరుల కేటగిరిలో ఒకరికి నియామక పత్రం కలెక్టర్ అందజేశారు. మన సమాజంలో అందరి సహకారంతో సుస్థిర అభివద్ధి లక్ష్యాలను సాదిద్దాం, గుర్తుంచుకుందాం 2030ను అనే పోస్టర్లను స్వచ్ఛందసంస్థ ముద్రించగా కలెక్టర్, జేసీలు విడుదల చేశారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ ఐ. కిషోర్, డ్వామా పీడీ జివి. సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వరనాయక్ , డిఆర్ డిఎ పీడీ పి.ఎస్.ఆర్ ప్రసాద్, డిఇఓ తహెరా సుల్తానా, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి , సమగ్ర శిక్ష ఏపిసి ఏ.శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

దాళ్వా సాగుకు అనుమతి ఇవ్వాలి : రైతు సంఘం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఈ ఏడాది రబీలో దాళ్వా సాగుకు అనుమతి ఇప్పించాలని కోరుతూ ఎపి రైతు సంఘం, ఎపి కౌలు

వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

రైతుల సంఘ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రం అందజేశారు. బంటుమిల్లి మెయిన్ కాల్వ, అనుబంధ కాల్వల క్రింద ఆయకట్టు అంత సముద్ర తీర ప్రాంతం కావడంతో ఉప్పు శాతం అధికంగా ఉండటం వల్ల ఇతర ఏ పంటలు పండబోవని పేర్కొన్నారు. వరి సాగునకు తప్ప ఎలాంటి పంటలు పండబోవని పేర్కొన్నారు. ఈ ఏడాది రబీలో దాళ్వా సాగుకు అనుమతి ఇప్పించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, ఎల్.అజయ్ ఘోష్,కౌలు రైతుల సంఘ ప్రతినిధులు, రైతులు ఉన్నారు.

పాల సంఘం ఎన్నికలకు నామినేషన్లు

ప్రజాశక్తి-మోపిదేవి.

మండల కేంద్రం మోపిదేవి శివారు రావి వారి పాలెం గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలకు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. రావి లక్ష్మణరావు ప్యానల్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి రిటైర్డ్ కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం డి ఎస్ జాన్సన్ తెలిపారు. నామినేషన్లు ఎనిమిదో తేదీన పరిశీలిస్తామని, 9వ తేదీన ఉపసంహరించుకోవచ్చని, అవసరాన్ని బట్టి ఈనెల 14వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు రావి రాంప్రసాద్, రావి రత్నగిరి, రావి ప్రభు ప్రసాద్, రావి రామనాధ బాబు, బండి రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనే ప్రభుత్వ లక్ష్యం : జోగి

ప్రజాశక్తి-పెడన

ప్రజలకు పారదర్శక పాలనను అందించటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పెడన పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారంఆయన పర్యటించారు. పెడన 2వ సచివాలయం పరిధిలోని 5,6వ వార్డులో విస్తతంగా పర్యటించారు. తొలుత ఆయన 5వ వార్డులో ఇంటింటికి మంత్రి జోగి రమేష్ వెళ్లి అందర్నీ ఆప్యాయంగా పలకరించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి,సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ప్రజలు పొందిన లబ్ధి వివరాలతో కూడిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందచేశారు. అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ చిన్నారులతో కాసేపు ముచ్చటించి అంగన్వాడీ టీచర్లు డి.ఝాన్సీ రాణి, కమరిన్నిసాలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెడన మునిసిపల్ ఛైర్మెన్ బళ్ళా జ్ఞాన లింగ జ్యోత్స్న రాణి,మాజీ ఎంపిపి బొడ్డు శ్యామలాదేవి, 5 వ వార్డు కౌన్సిలర్ వైస్ ఛైర్మెన్ ఎం.డి. ఖాజా, 6 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యుం (బాబులాల్), 3 వ వార్డు కౌన్సిలర్ బళ్ళా గంగయ్య, 4 వ వార్డు కౌన్సిలర్ రెహతున్నీసా పెడన తహశీల్దార్ పి.మధుసూదనరావు, మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, వైసిపి పట్టణ అధ్యక్షులు బండారు మల్లిఖార్జునరావు, గౌసి ,రియాజ్ రెహమాన్ , ఆహార సలహా కమిటీ ఛైర్మెన్ హనీఫ్ ఖాన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాన భైరవ లింగం ,ఎం. డి. హాఫీజ్, కో ఆప్షన్ మెంబర్లు మున్నా,వీరంకి నరసింహ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలస్థాయిలోనే దాతృత్వం అభినందనీయం

సోదరి జ్ఞాపకార్థం పాకెట్ మనీతో నున్న హైస్కూల్ కు స్టేషనరీ బహూకరణ

విజయవాడ రూరల్ : విద్యార్థులు పాఠశాలస్థాయిలోనే దాతృత్వాన్ని అలవర్చుకోవాలని విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాలు భూపాల్ రెడ్డి సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2009లో నున్న హైస్కూల్ టెన్త్ టాపర్ దాసరి చంద్రశ్రీ 9వ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం, ప్రస్తుతం అదే పాఠశాలలో చదువుతున్న సోదరి దాసరి రత్నశ్రీ లక్ష్మీ, సోదరుడు రామచంద్ శ్రీ ఈశ్వర్ తమ పాకెట్ మనీతో పాఠశాలకు స్టేషనరీని సోమవారం బహుకరించారు. పాఠశాల విద్యార్థులు కోసం ఏ4 పేపర్లతోపాటు ఇతర స్టేషనరీని వారు హెచ్ఎం భూపాల్ రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చిన్నతనం నుంచే దాతృత్వాన్ని అలవాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీని వధా చేయకుండా, ఆ మొత్తంతో పాఠశాలకు స్టేషనరీని సమకూర్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. చంద్రశ్రీ పదో తరగతిలో ఉత్తమ విద్యార్థిగా నిలిచిందని, ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతూ, రామవరప్పాడు రింగ్ వద్ద 2013 నవంబర్ 7న జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిందన్నారు. ఉత్తమ విద్యార్థులను ఇతరులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సెకండ్ హెచ్ఎం రవిప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుడు ఈశ్వరరావు పాల్గొన్నారు.

స్టేషనరీని బహూకరిస్తున్న విద్యార్థులు

అర్జీలను పారదర్శకంగా పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

స్పందన అర్జీలు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించి, అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ మహేష్ కమార్ రావిరాల సోమవారం కలెక్టరేట్లో స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ స్పందనలో వచ్చిన అర్జీలు పరిష్కారంతో పాటు రీఓపెన్ కేసులపై కలెక్టర్ సమీక్షిస్తూ రెవెన్యూ, సర్వే శాఖలకు సంబంధించి రీఓపెన్ కేసులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఈ శాఖల రీఓపెన్ కేసులపై సమీక్షించాలని కలెక్టర్ జేసీకి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలు సరైన విధంగా పరిష్కరించకపోతే రీఓపెన్ అయ్యే అవకాశం ఉందన్నారు. స్పందన అర్జీలు ప్రోపర్‌గా డిస్పోజ్ చేయాలన్నారు. రీఓపెన్ కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాపరిషత్, మున్సిపల్ కార్పొరేషన్లలో కారుణ్యనియామకాలు చేపట్టేందుకు వెంటనే అవసరమైన నివేదికలు సమర్పించాలని జరిపి సిఇఒ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.జగనన్న క్రీడా సంబరాలు-2022 నిర్వహణకు సంబంధించి స్పోర్ట్స్ అథారిటీ ముద్రించిన పోస్టర్లు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు. ఈ నెల 10,11,12 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో, 20,21 తేదీలో జిల్లా స్థాయిలో క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయని, క్రికెట్ మినహా మిగతా క్రీడల్లో పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఫైనల్లో విజేతలకు రూ.50 లక్షల నగదు బహుమతి పంపిణీ జరుగుతుందని జిల్లా క్రీడల అధికారి ఝాన్సీ తెలిపారు.

దాడుల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం : ఐద్వా

కలెక్టరేట్ (కృష్ణా) : మహిళలపై దాడుల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఐద్వా కృష్ణాజిల్లా అధ్యక్షురాలు వి.జ్యోతి ఆవేదన వ్యక్తంచేశారు. ఐద్వా మచిలీపట్నం నగర కమిటీ మహాసభ సోమవారం స్థానిక జ్యోతి రావు పూలే విజ్ఞాన కేంద్రంలో జరిగింది. జ్యోతి మాట్లాడుతూ దేశంలో బూర్జువా ప్రభుత్వాల హయాంలో మహిళలపై అనేక రకాలైన దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నగర కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది అధ్యక్షురాలు సిహెచ్ విజయలక్ష్మి, కార్యదర్శిగా కె.సుజాత, కోశాధికారి టి.చాందిని ఎన్నికయ్యారు.

విద్యుత్ అధికారుల విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలంలో విద్యుత్ శాఖ అధికారులు విజిలెన్స్ తనిఖీలు సోమవారం నిర్వహించారు. అదనపులోడు వాడుతున్న వినియోగదారుల నుంచి రూ.3.75 లక్షలు జరిమానా విధించినట్లు ఘంటసాల విద్యుత్ శాఖ ఎఇ పి.రవికుమార్ తెలిపారు. ఉయ్యూరు డివిజన్ ఈఈ సిహెచ్.రాంబొట్లు, విజిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు 35 బృందాలుగా ఏర్పడి, 2224 గృహ వినియోగ, 66 వాణిజ్య సముదాయ సర్వీసులను తనిఖీ చేశారు. 148 సర్వీసుల్లో అదనపు లోడు వాడుతున్న గుర్తించి వారికి జరిమానా విధించినట్లు ఈఈ రాంబొట్లు తెలిపారు. విద్యుత్ అక్రమంగా వినియోగిస్తే కేసులు నమోదు చేసి జరిమానాతోపాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉయ్యూరు ఏడి ఎం.వి.వి.రామకృష్ణ, చల్లపల్లి ఏడిఈ పి.శివనాగేశ్వరరావు, అవనిగడ్డ ఏడిఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, మోపిదేవి ఏఈ పాండురంగారావు పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారులు గడువు తేదీ లోపల తమ బిల్లులు చెల్లించి పెనాల్టీ నుంచి మినహాయింపు పొందాలని, విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యము చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులు విద్యుత్ చౌర్యం గురించి ఫిర్యాదు చేయాలనుకుంటే 9440812362, 9440812363, 8331014951కు తెలపాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధిలోని లంకపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్)లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కో - ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ డి.నాగమల్లేశ్వరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని తక్కువ ధరలకు అమ్ముకోకుండా ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ క్వింటాల్ ధర రూ.2060, సాధారణ రకం రూ.2040కి పిఏసీఎస్ లో అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గల్లా గిరీష్, సెక్రటరీ పామర్తి సోమేశ్వరావు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి వాకా రామచంద్ర రావు, రైతులు పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపై గళం విప్పాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కవులు సమాజంలోని సమస్యలను పరిష్కరించేందుకు తమ గళం విప్పాలని దిశ డిఎస్.పి రాజీవ్ కుమార్ అన్నారు. సీనియర్ సిటిజన్ మాస పత్రిక వార్షిక పురస్కారాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన 50 మంది కవులు, కవయిత్రులను సత్కరించారు. స్థానిక బెల్ కంపెనీ ఉద్యోగుల సంఘ మందిరంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కవులు పద్యకవితలు చదివారు. ప్రమణ కవి రాధిక అధ్యక్షత వహించారు. ఈ వార్షిక పురస్కార సభలో రాజీవ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషలో ఎంతో లాలిత్యం ఉందన్నారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుల కుటుంబంలో జన్మించిన పునుకోల్లు సత్యనారాయణ తెలుగు భాష కోసం సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పింగళి పాండురంగారావు (బంగోలు) బోనగిరి రాజా రెడ్డి (మంచిర్యాల), మెతుకూరి వెంకటేశ్వరరావు, కన్నారు లక్ష్మీ కాంతం (హైదరాబాద్), రాజేం ప్రసాద్,బ్రహ్మం. బి సత్య నారాయణ సింగ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కూచిపూడి నాట్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

స్వచ్ఛమైన తాగునీరందించటమే లక్ష్యం

ప్రజాశక్తి-పెదపారుపూడి

గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని జలజీవన్ మిషన్ (జెజెఎం) టీమ్ లీడర్ పి.రాధాలక్ష్మి అన్నారు. జలజీవన్ మిషన్ (జెజెఎం) కార్యక్రమాలపై అవగాహన నిమిత్తం పెదపారుపూడి మండలం చిన్న పారుపూడి గ్రామంలో ఎంపియుపి పాఠశాల విద్యార్థులతో కలిసి సోమవారం ర్యాలీని నిర్వహించారు. గ్రామంలో పురవీధుల్లో ఏర్పాటుచేసిన సభలో రాధాలక్ష్మి మాట్లాడారు. ప్రభుత్వం జల జీవన మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరందేలా గ్రామాల్లో పైప్‌లైన్లను ఏర్పాటుచేస్తోందన్నారు. గ్రామంలో పైపులైను ఏర్పాటు పూర్తయిన తర్వాత ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్ అందరికీ అందేలా కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నేడు దుర్గగుడి మూసివేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ నెల 8వ తేదీన రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా దేవస్థాన వైదిక కమిటీ వారి సూచనల మేరకు ఆగమశాస్త్ర ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల నుండి శ్రీ అమ్మవారి ప్రధానాలయం, ఉప ఆలయాలు మూసివేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం యధావిధిగా, దర్శనాలు అర్జిత సేవలు కొనసాగనున్నట్లు తెలిపారు.

చిట్టినగర్‌లో దీపోత్సవం

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ నగరాల సీతారామ స్వామి మహాలక్ష్మి అమ్మవర్ల దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయంత్రం దీపోత్సవం, జ్వాలాతోరణం మొదలగు కార్యక్రమాలు అత్యంత వైభావంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దీపోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రములో కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతురావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రమ్యకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-భవానీపురం: 42వ డివిజన్ ప్రాంతానికి చెందిన నక్క రమ్య ఇటీవల కాలంలో కంటి చూపు కోల్పోవడంతో సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా వచ్చిన వీడియోని

చూసిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు స్పందించారు. సోమవారం వెలంపల్లి ఫౌండేషన్ సభ్యులైన కొనకళ్ల విద్యాధరరావు బాధితురాలి తల్లి నక్క స్వాతికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేలు వెలంపల్లి ఫౌండేషన్ తరుపున అందజేశారు. భవిష్యత్తులో ఆమె వైద్యానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షులు పల్లపోతు మురళీకష్ణ (కొండపల్లి బుజ్జి), స్థానిక కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి, బంక శివ, అబ్దుల్ అజీజ్, కరీమ్, గంపా నవీన్, చిచ్చా తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో ఆదివారం రాత్రి ఎస్‌ఎఫ్‌ఐ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న అంశాలపై విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించే విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన విద్యార్థులందరికీ విద్యా పథకాలు వర్తింపచేయాలని కోరారు. సమావేశం అనంతరం 18 మందితో ఎస్‌ఎఫ్‌ఐ విజయవాడ పశ్చిమ నూతన నగర కమిటీ ఎన్నికైంది. అధ్యక్షునిగా కె.బాలు, కార్యదర్శిగా వి.గిరీష్, ఉపాధ్యక్షులుగా వి.మణి శంకర్, జి.రామ్ గణేష్, టి.కార్తీక్ శివ, జి.వెంకటేష్, జాయింట్ సెక్రటరీలుగా కె.బి.గిరి, కె.సంగీత కుమార్, పి.సాయి తేజ, బి.గోపి తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, మాజీ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బోయి సత్యబాబు, కెబియన్ కళాశాలకు చెందిన పీటీ మాస్టర్ హేమచంద్ర, యుటిఎఫ్ నాయకులు సుబ్బారావు పాల్గొన్నారు.

పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికైన ఎస్‌ఎఫ్‌ఐ నూతన కమిటీ

పటమటలో...

17వ డివిజన్‌లో...

22వ డివిజన్‌లో...

బిజెపి మతోన్మాద విధానాలపై పోరాటం

రష్యన్ విప్లవ దినోత్సవంలో సిపిఎం నేతలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: రష్యన్ విప్లవ స్ఫూర్తితో కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం రష్యన్ విప్లవ 105వ దినోత్సవం సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ ఖాదర్ సెంటర్‌లో సిఐటియు, ఐద్వా, సిపిఎం పతాకాలను డి.వి.కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, ఆకలి, ఉపాధి సమస్యలు పరిష్కారం కోసం సోషలిస్టు రాజ్యాలు రావాలన్నారు. దేశ సంపదను, దేశ సమైక్యతను కాపాడుకునేందుకు బిజెపి ప్రభుత్వాన్ని దేశం నుండి తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, పశ్చిమ నగర కార్యదర్శి ఎ.వెంకటేశ్వరావు, సిపిఎం నాయకులు వి.శ్రీను, కె.లక్ష్మణరావు, పి.రాజు, యం.కోండారెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** పటమటలోని 12, 13, 14 డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు వి.గురుమూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పటమట డివిజన్ శాఖ కార్యదర్శి డి.రవీంద్ర, నాయకులు ఎస్.కె.మస్తాన్, సిఐటియు నగర నాయకులు వి.బి.రాజు, ఏడుకొండలు, వై.ఎల్లారావు, పి.రాజు, ఈనాడు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. మొగల్‌రాజపురంలోని సిపిఎం కార్యాలయం వద్ద సీనియర్ సభ్యులు కుందేటి చిన్నా జెండా ఆవిష్కరించారు. తూర్పు నగర కమిటీ సభ్యులు మురహరిరావు సోవియట్ విప్లవం యొక్క విశిష్టతను, దాని ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నగర కమిటీ సభ్యులు దావులూరి శ్రీనివాసరావు, శేషుకుమారి, పరసాకిరణ్, కొమరవల్లి విజయ్, భూషణం, రాయుడు, వేమూరి శ్రీనివాసరావు, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ:** కృష్ణలంక 21, 22 డివిజన్లతో పాటు రాణిగారితోటలోని 17వ డివిజన్‌లో రష్యన్ అక్టోబర్ విప్లవ దినోత్సవం జరిగింది. కృష్ణలంక 21వ డివిజన్, రాణిగారితోటలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం జెండాను రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, 22వ డివిజన్ మానుకొండ భవన్ వద్ద తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలవలంభిస్తున్న మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయాలకతీతంగా అందరూ ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని రకాల ధరలనుపెంచేసి ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతూ దేశ సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. వ్యవసాయ విద్యుత్ మీటర్లు, ఆస్తి పన్ను పెంపు, చెత్త పన్ను విధింపు, నూతన విద్యావిధానం అమలు తదితర అనేక ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తూ బిజెపి ప్రభుత్వానికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఊడిగం చూస్తూ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు ఎన్.హరినారాయణ, టి.చంద్రశేఖర్, వరప్రసాద్, కోరాడ రమణ, తాడి రామణ, కాయల లక్ష్మణ, తాతాసాంబయ్య, వాజా శ్రీనివాసరావు పాల్గొన్నారు. సింగ్‌నగర్ 58, 60వ డివిజన్లలో కె.దుర్గారావు జెండాను ఆవిష్కరించారు.

విద్యార్థులకు సకాలంలోనే పాఠ్యపుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

అధికారుల సహకారం, పర్యవేక్షణతో పాఠశాల విద్యార్థులకు సకాలంలోనే పాఠ్యపుస్తకాలను అందించినట్లు ఎపి వెబ్ ఆఫ్‌సెట్‌ప్రింటర్స్ అసోసియేషణ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు పి.వి. సూర్యనారాయణ, కె.మధుసూధనరెడ్డి తెలిపారు. టిక్కిల్ రోడ్డులోని ఓ హోటల్‌లో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈవిద్యా సంవత్సరానికిగాను ప్రభుత్వమే పేపర్ పంపిణీ చేసి ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్ల పుస్తకాల ముద్రణ చేయించి అతి తక్కువ ధరకే విద్యార్థులకు సరఫరా చేసినట్లు తెలిపారు. ఈవిదానం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు గత సంవత్సరం కంటే అతి తక్కువ ధరకే విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు తెలిపారు. కరోనా కారణంగా పేపరు సరఫరాలో అనేక ఇబ్బందులు వచ్చాయని అయినా అధికారుల సహకారంతో పాఠ్యపుస్తకాలను ముద్రించి సకాలంలో అందచేసినట్లు తెలిపారు. అయితే పాఠ్యపుస్తకాల ముద్రణ, సరఫరాకు సంబంధించి కొన్ని అసత్య కథనాలు వచ్చాయని వాటిని ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బీమిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మైనేని సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ జాస్తి నాగేశ్వరరావు, కోశాధికారి బి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: స్పందనలో అర్జీలను అధికారులు నిశితంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. సోమవారం స్థానిక పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమంలో నిర్వహించి అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. స్పందనలో 73 వినతులు నమోదు కాగా వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 29 వచ్చాయి. తన పరిధిలోని వాటిని కలెక్టరు తక్షణమే పరిష్కరించగా కొన్నింటిని విచారించి పరిశీలించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని అన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వాటిపై నిర్లక్ష్యంగా కాకుండా భాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజలకు సత్వరమే మంచి సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని అధికారులు విస్మరించరాదన్నారు. స్పందన పోర్టల్లో గడువు తీరిన అర్జీలు ఉండరాదన్నారు. 48 గంటల్లో పరిష్కరించాల్సిన వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో అధికారులు సక్రమంగా పని చేయకపోవడంతోనే అధిక స్థాయిలో అర్జీలు పునరావృతం అవుతున్నాయన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయని తద్వారా అర్జీదారులలో సంతృప్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, అసిస్టెంట్ డిప్యూటి కలెక్టర్లు ఎస్.రామలక్ష్మి, ఖతీఫ్ కౌసర్ బానో, డ్వామా పీడీ జ. సునీత, డీఈవో సీవీ రేణుక, ఐసీడీఎస్ పీడీ యం.ఉమాదేవి, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి కె.అనురాధ, డీఎస్‌వో పి.కోమలి పద్మ, హౌసింగ్ పీడి శ్రీదేవి పాల్గొన్నారు.

చేనేత, హస్తకళాకారులను ప్రోత్సహించాలి : గోపాల్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: చేనేత, హస్తకళాకారులకు ప్రోత్సాహం అందించాలని నాబార్డు (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) రీజనల్ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్.గోపాల్ అన్నారు. నాబార్డు ఆర్థిక సహకారంతో నేస్తం రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహణలో పివిపి మాల్‌లో స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమంలో భాగంగా చేతివృత్తి కళాకారుల స్టాల్స్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎం.ఆర్.గోపాల్ మాట్లాడుతూ గ్రామీణ ఉత్పత్తులను ప్రతిఒక్కరికీ అందించడంతో పాటు చేతివృత్తి కళాకారులకు వారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు నాబార్డు కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోనే తొలిసారిగా 'స్టాల్ ఇన్ మాల్' అనే వినూత్న పథకం ద్వారా వివిధ మాల్స్‌లో మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కోసం స్టాల్స్‌ను ఏర్పాటు చేయించామని వీటికి నాబార్డు సహకారం అందిస్తుందన్నారు. 90 రోజుల పాటు ఈ ప్రదర్శన వివిధ స్టాల్స్ నిర్వాహకులకు అవకాశం ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల వారు ఇక్కడ స్టాల్స్ ఏర్పాటుచేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈపథకం విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో

నాబార్డు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి మహిళలకు ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ప్రదర్శనలో కొండపల్లి బొమ్మలు, చేనేత వస్తువులు, ఆర్టిఫిషియల్ జ్యూయలరీ, హ్యాండీక్రాఫ్ట్స్ స్టాల్స్ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మిలింద్ చౌసాల్‌కర్, నేస్తం రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ సీఈవో వి.సురేష్, డైరెక్టర్ వి.నందిని, అసిస్టెంట్ మేనేజర్ జె.జయరాజు, మీనాక్షి హ్యాండీక్రాఫ్ట్స్ నిర్వాహకులు మీనాక్షి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.